క్లుప్తంగా

పనుల పరిశీలన

ఏటూరునాగారం: తాడ్వాయి, ఏటూరు నాగారం మండలాల్లో ఐటీడీఏ ద్వారా నిర్వహిస్తున్న భవన నిర్మాణ పనులను ఐటీడీఏ ట్రైబల్ వెల్ఫేర్ ఈఈ హేమలత మంగళవారం పరిశీలించారు. పనులను వేగంగా, నాణ్యతతో చేపట్టాలన్నారు. ఆమె వెంట టీఏలు, సిబ్బంది పాల్గొన్నారు.

కోయ లంబాడీ ఉద్యోగులను బదిలీ చేయాలి

మంగపేట: ఏటూరునాగారం ఐటీడీఏలో కార్యాలయంలో ఉద్యోగరీత్యా పనిచేస్తున్న కోయ లంబాడీలను వెంటనే బదిలీ చేయాలని మన్యసీమ పరిరక్షణ సమితి డోలుదెబ్బ రాష్ట్ర అధ్యక్ష ఉపాధ్యక్షులు గొప్ప వీరయ్య, నల్లె బోయిన లక్ష్మణ్‌రావు మంగళవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కోయ లంబాడీలు ఐటీడీఏలో ఉద్యోగులుగా ఉండటం వలన ఆదివాసీ గిరిజనులకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. ఐటీడీఏలోని వివిధ విభాగాల్లో ఉద్యోగులుగా పనిచేస్తు ఐటీడీఏ పీఓకు తప్పుడు సమాచారం ఇస్తున్నారని వారు ఆరోపించారు. దీంతో గిరిజన చట్టాలు, జీఓలు అమలు కావడంలేదని, గ్రీవెన్స్ దరఖాస్తులు, కలెక్టర్ ప్రజావాణి ఫిర్యాదులను తహసీల్దార్‌లు పరిష్కరించడం లేదని వారు పేర్కొన్నారు. లంచాలు ఇస్తేనే సమస్యలకు పరిష్కారం లేదంటే కావడం లేదన్నారు.

అన్నదానం

ములుగు: బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు నాయకులు మంగళవారం ములుగు జిల్లాకేంద్రంలోని ఏరియా ఆస్పత్రిలో అన్నదానం నిర్వహించారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జగదీశ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ములుగు జెడ్పీటీసీ సకినాల భవాని జన్మదినం సందర్భంగా అన్నదానం చేసినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండీ రియాజ్‌మీర్జా, మేరుగు సంతోశ్, ఎంపీటీసీ గొర్రె సమ్మయ్య, యూనుస్, సుభాశ్, తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

వెంకటాపురం(ఎం): మండలంలోని కేశవాపూర్ గ్రామానికి చెందిన జాతీయ మానవ హక్కుల కమిటీ తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ డాక్టర్ మొగుళ్ల భద్రయ్య తల్లి వెంకటమ్మ ఇటీవల మృతి చెందింది. దీంతో బాధిత కుటుంబాన్ని జాతీయ మానవ హక్కుల కమిటీ చైర్మన్ ప్రముఖ న్యాయవాది డాక్టర్ మహ్మద్ యాసిన్, వైస్ చైర్మన్ డాక్టర్ నసీర్ పాషాఖాద్రి మంగళవారం పరామర్శించారు. మృతురాలి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపి మనోధైర్యం కల్పించారు. వెంకటమ్మ ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పాల్తీయా రాజశేఖర్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ శనిగరపు ప్రవీణ్ కుమార్, రాష్ట్ర నాయకులు ఎలకంటి రాజు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం



వెంకటాపురం(కె): మండల కేంద్రానికి చెందిన కార్ డ్రైవర్ హరినాథ్ కుమార్తె అనారోగ్యంతో మంగళవారం మృతి చెందింది. దీంతో బాధిత కుటుంబానికి డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో రూ.11,000లను ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో డ్రైవర్లు మధు, దాయక పవన్, తలంటి సతీష్, వంశీ తదితరులు ఉన్నారు.

పీఆర్‌సీ అమలు చేయాలని నిరసన



కాళేశ్వరం: పీఆర్‌సీని వెంటనే అమలు చేయాలని మహదేవపూర్ మండలం కన్నెపల్లిలోని కేటీపీపీ పంపుహౌస్ వద్ద విద్యుత్ ఉద్యోగులు నల్ల బ్యాడ్జిలతో మంగళవారం నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్‌ఇంజనీర్ సాదిక్‌పాషా, జేపీఏలు అశోక్, నరేన్, జగదీష్, ఆర్టిజన్ కార్మికులు రవీందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, రాజబాపు, మల్లయ్య, రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

నియామకం

మొగుళ్లపల్లి: మండల కేంద్రానికి చెందిన బండారి రామస్వామిని తెలంగాణ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మండల అధ్యక్షుడిగా నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు మంగళ్లపెల్లి శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో తెలంగాణ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మండల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రామస్వామిని ఎన్నుకుని నియామక పత్రం అందజేశారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ జరిగే వరకు మాదిగలంతా ఏకతాటిపై వచ్చి కేంద్ర ప్రభుత్వంపై పోరాటం చేయాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు బండారి రాజు, బండారి అంద్రయ్య, దొమ్మేటి రవి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం



వెంకటాపురం(ఎం): సెన్స్ డే వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు





ఏటూరునాగారం: ఎగ్జిబిట్లు ప్రదర్శిస్తున్న విద్యార్థులు



ఏటూరునాగారం: గుండెవల్ల జరిగే లాభాలను వివరిస్తున్న విద్యార్థులు



ములుగు రూరల్: సీవీ రామన్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు



మంగపేట: కోమటిపల్లి ఆశ్రమ పాఠశాలలో..

ములుగు రూరల్: జాతీయ సైన్స్ దినోత్సవాన్ని మండలంలోని బండారుపల్లి మోడల్ స్కూల్‌లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ రవిప్రసాద్ ఆధ్వర్యంలో సీవీ రామన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాఠశాల విద్యార్థులు శాస్త్రీయ దృక్పథంపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. పాఠశాలకు చెందిన తొమ్మిదవ తరగతి చదువుతున్న విద్యార్థిని దేవిప్రియ 108 రసాయన మూలకాలను వరుస క్రమంలో చెప్పినందుకు గాను ఏఎంఓ సుదర్శన్ బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మంజుల, రుద్రమాదేవి, రమేశ్, రామదాసు, ఆయేషా, అపర్ణ, అనురాధ, హనీఫ్, శ్రీనివాసచారి, సుధారాణి, రవీందర్, రాజు, అనిత, రాజన్న, పీఈటీ నాగరాజు పాల్గొన్నారు.

ఏటూరునాగారం: సైన్స్‌తోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ ఉందని ఉపాధ్యాయులు శ్రావణ్‌కుమార్, రాజన్న, రాంబాబు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్, యూపీఎస్ నేతాజీనగర్ పాఠశాలల్లో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. 7 నుంచి 10వ తరగతి విద్యార్థులు వివిధ సైన్స్ పరిశోధనలు, మానవ శరీరంలోని అవయవాలు, వాటి పనితీరును పదో తరగతి విద్యార్థులు పూజ, అభినయశ్రీ, శ్రీనివాస్, శ్రావ్యలు తోటి విద్యార్థులకు వివరించారు. రాకెట్, విద్యుత్, భూమి, వర్షాలు, పంటల దిగుబడి ఇలా పలు అంశాలు ఏవిధంగా ఉపయోగపడుతాయని శకటాలను 9వ తరగతి విద్యార్థులు అనూష, తేజ, ప్రవంజన, సాయిచరణ్, పవణ్‌కుమార్, కౌశిక్, రుత్విక్‌లు తయారు చేసి ప్రదర్శనలో వినిపించారు. అలాగే జెడ్పీహెచ్‌ఎస్‌లో పలు రకాల రంగులతో మానవ శరీర అవయవాలను బొమ్మలను గీసి అందరిని ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీహెచ్‌ఎస్ టీచర్లు ధర్మారావు, సుగుణావేది, యూపీఎస్ పాఠశాల హెడ్మాస్టర్ రవీందర్, ఉపాధ్యాయులు సమ్మక్క, హేమలత, విజయ్, భూలక్ష్మి, లక్ష్మి పాల్గొన్నారు.

వెంకటాపురం(ఎం): మండలంలోని నర్సాపూర్ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా విద్యార్థులు సైన్స్‌కి సంబంధించిన వివిధ చిత్రాలను ముగ్గుల వేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో ప్రధానోపాధ్యాయులు శ్రీమతి ఠాకూర్ మంజుల మాట్లాడుతూ.. విద్యార్థులు సైన్స్‌పై ఆసక్తిని పెంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మధుసూదన్, విమల, అజ్మీరా సులోచన, సముద్రాల శ్రీనివాసా చార్యులు, బండారి జగదీశ్ పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని జవహర్ నగర్ మోడల్ స్కూల్లో, మండల కేంద్రంలోని వేద వ్యాస ఉన్నత పాఠశాలలో సైన్స్ దినోత్సవ వేడుకలను విద్యార్థులు నిర్వహించుకున్నారు.

మంగపేట: మండలంలోని కోమటిపల్లి గిరిజన బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని సైన్స్ ఉపాధ్యాయుడు పుల్సం రమేష్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమ పాఠశాల హెచ్‌ఎం సారంగపాణి సీవీరామన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పలు తరగతుల విద్యార్థులు ప్రదర్శించిన ఎగ్జిబిట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులు గుండె, ఊపిరితిత్తులు పని తీరుపై ప్రదర్శించిన తీరును విద్యార్థులు, ఉపాధ్యాయులు ఎంతో ఆసక్తిగా తిలకించారు. అదే విధంగా మంగపేట, మల్లూరు, నర్సింహాసాగర్, రాజుపేట తదితర పాఠశాలల విద్యార్థులు సైన్స్ ఎగ్జిబిట్లను ప్రదర్శించారు. కార్యక్రమంలో ఆశ్రమ పాఠశాల వార్డెన్ మద్దెల అంజయ్య, ఉపాధ్యాయులు లక్ష్మమ్మ, సమ్మయ్య, కృష్ణయ్య, భాస్కర్, సాలమ్మ, శ్రీనివాసరావు, కిరన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌ఎస్‌తాడ్వాయి: సైన్స్‌పై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని మేడారం గిరిజన ఆశ్రమ ఇంగ్లీష్ మీడియం పాఠశాల ఇన్‌చార్జ్ హెచ్‌ఎం సరోజన అన్నారు. మంగళవారం పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని నిర్వహిచారు. విద్యార్థినులకు క్విజ్, వ్యాసరచన, ఉపన్యాసన, ముగ్గుల పోటీలు, సైన్స్ చిత్రలపై పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థినులకు బహుమతులు ప్రదానం చేశారు. మండలంలోని బీరెల్లి జెడ్పీ పాఠశాలలో సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు.

తాగునీటి సమస్యను రానివ్వొద్దు



మాట్లాడుతున్న ఎంపీడీఓ అడ్డూరి బాబు

వెంకటాపురం(కె): రానున్న వేసవి కాలంలో మండలంలోని అన్ని గ్రామాల్లో తాగునీటి సమస్యను రానివ్వకుండా అధికారులు చర్యలు చేపట్టాలని ఎంపీడీఓ అడ్డూరి బాబు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ సమావేశ మందిరంలో మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. మండలంలో జరుగుతున్న ఉపాధిహామీ పనులు, కంటి వెలుగు, తాగు నీటి సమస్యపై చర్చించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ.. మండలంలో నిర్వహిస్తున్న కంటి వెలుగు వైద్య శిబిరాలకు ప్రజలు పూర్తి స్థాయిలో హాజరయ్యేలా చూడాలన్నారు. రానున్న వేసవి కాలంలో గ్రామాల్లో ఉన్న మంచి నీటి బోర్ల మరమ్మతులు చేయించడంతో పాటు వాటర్ ట్యాంక్‌లకు సంబంధించిన పైప్ లైన్ మమ్మతులు చేయించాలని అన్నారు. ఉపాధిహామీ పనుల్లో కూలీలు పెద్ద సంఖ్యలో హాజరయ్యేలా సిబ్బంది చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శ్రీనివాసరావు, మిషన్ భగీరథ ఏఈ చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

విద్యార్థుల ప్రతిభ



సర్టిఫికెట్లతో విద్యార్థులు

ఏటూరునాగారం: మండల కేంద్రంలోని గిరిజన భవన్‌లో ఈనెల 26న నిర్వహించిన 5వ రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో మండల కేంద్రానికి చెందిన గిరిజన గురుకుల క్రీడా పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ చాటారని ప్రిన్సిపాల్ తునికి వెంకటేశ్వర్‌రాజు తెలిపారు. 35 మంది వివిధ క్యాటగిరిల్లో గెలుపొందడంతో వారిని మంగళవారం పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు. కార్యక్రమంలో పీడీ శ్రీనివాస్, బాక్సింగ్ కోచ్ వేణుగోపాల్ పాల్గొన్నారు.

పాఠశాలల ఆకస్మిక తనిఖీ



వెంకటాపురం(కె): మాట్లాడుతున్న భాగ్యలక్ష్మి



మంగపేటలో..

వెంకటాపురం(ఎం): మండల కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలను మండల ప్రత్యేకాధికారిని భాగ్యలక్ష్మి ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజన పనితీరు పరిశీలించి, విద్యార్థుల పదవ తరగతి వార్షిక పరీక్షల సన్నద్ధంపై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు జనగాం బాబురావు, ఎస్‌ఎంసీ చైర్మన్ చికుర్తి రమేశ్, పాఠశాల టీచింగ్ అండ్ నాన్ టీచింగ్ స్టాఫ్ పాల్గొన్నారు.

మంగపేట: మండలంలోని కమలాపురం జెడ్పీ ఉన్నత పాఠశాలను మండల స్పెషలాఫీసర్ రవి ఇన్‌చార్జ్ ఎంపీడీఓ శ్రీనివాస్‌తో కలిసి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. నేషనల్ సైన్స్‌డే సందర్భంగా పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన కృత్యాలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా పదోతరగతి విద్యార్థులకు అందించే స్నాక్స్‌పై విద్యార్థుల అభిప్రాయాన్ని వారు అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో మధ్యాహ్న బోజనాన్ని పరిశీలించారు. ప్రభుత్వ మెనూ ప్రకారంగా భోజనం అందుతుందా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మన ఊరు–మన బడి కార్యక్రమం ద్వారా పాఠశాలలో జరుగుతున్న పనులను వారు పరిశీలించారు. వారి వెంట మండల ఇన్‌చార్జ్ హెచ్‌ఎం రాజేష్‌కుమార్, పాఠశాల ఉపాధ్యాయులు ఉన్నారు.

నాణ్యతా ప్రమాణాలు పాటించాలి



రోడ్డు పనులు ప్రారంభిస్తున్న సర్పంచ్

ఏటూరునాగారం: సీసీ రోడ్ల నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని సర్పంచ్ ఈసం రామ్మూర్తి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పలు వార్డుల్లో నిర్మిస్తున్న రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. ప్రజలు సహకరించి రోడ్ల నిర్మాణానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ మాదరి రామయ్య, ముక్కెర లాలయ్య, పగిడిపల్లి ఎల్లేష్, ముత్తయ్య, గ్రామ పంచాయతీ అధికారులు పాల్గొన్నారు.

అంధత్వ నివారణే ప్రభుత్వ ధ్యేయం

చిట్యాల: అంధత్వ నివారణే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని జెడ్పీటీసీ గొర్రె సాగర్ అన్నారు. మండలంలోని బావుసింగ్‌పల్లి గ్రామంలో రెండవ విడత కంటి వెలుగు శిబిరాన్ని జెడ్పీటీసీ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలోని 18 సంవత్సరాల పైబడిన వారందరు కంటి వెలుగు కార్యక్రమంలో పరీక్షలు చేసుకుని ఉచితంగా కంటి అద్దాలను తీసుకోవాలన్నారు. అలాగే లబ్ధిదారలుకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దామెరబోయిన నారాయణరావు, ఎపీఎం మంజుల, అజ్మీరా కిరణ్ నాయక్, సదానందం, వైద్యులు మహేశ్వరి, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

మల్హర్: మండలంలోని మల్లారం గ్రామంలో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ గోనె పద్మ అన్నారు. మల్లారం గ్రామంలో చేపడుతున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని మంగళవారం పద్మ ప్రారంభించి మాట్లాడారు. ఈ శిబిరంలో ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు నిర్వహించి, కంటి సమస్యలు ఉన్న వారికి అద్దాలు అందించడం జరుగుతుందని వెల్లడించారు. అనంతరం కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఆవిర్నేని ప్రకాష్‌రావు, రైతు బంధు సమితీ మండల అధ్యక్షుడు గోనె శ్రీనివాసరావు, కార్యదర్శి రాజు, రెవెన్యూ సిబ్బంది, రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

కుమారస్వామి సేవలు మరువలేనివి



ములుగు: సీడీ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ధనసరి సీతక్క



వెంకటాపురం(కె): సంతాప సభలో నాయకులు

ములుగు: కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నల్లెల కుమారస్వామి పార్టీకి చేసిన సేవలు మరువలేనివని ఎమ్మెల్యే ధనసరి సీతక్క అన్నారు. మంగళవారం నల్లెల కుటుంబ సభ్యులను సీతక్క పరామర్శించారు. అనంతరం మేడం రమణాకర్ సమర్పణలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బానోత్ రవిచందర్, ఎంపీటీసీ సభ్యుడు మావురపు తిరుపతిరెడ్డి నిర్మించిన నల్లెల స్మృతిగీతం సీడీని సీతక్క ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నల్లెల భరత్, టీపీసీసీ కార్యదర్శి పైడాకుల అశోక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇర్సవడ్ల వెంకన్న, వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు ఆకుతోట చంద్రమౌళి, మట్టివాడ తిరుపతి, దేవ్‌సింగ్, తదితరులు పాల్గొన్నారు.

వెంకటాపురం(కె): నల్లెల కుమారస్వామి మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని వెంకటాపురం సొసైటీ అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు చిడెం మోహనరావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని సొసైటీ ఫంక్షన్‌హాల్‌లో నల్లెల సంతాప సభ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కుమారస్వామి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సయ్యద్‌హుస్సేన్, సొసైటీ డైరెక్టర్ పల్నాటి ప్రకాశ్, ఎంపీటీసీలు కొండపర్తి సీతదేవి, గార్లపాటి రవి, నాయకులు మడుగూరి శ్రీను, తాటి సరస్వతి, దాసు, కాల్వ సుందర్రావ్, మన్యం సునీల్, చిడెం శివ, ధనపనేని నాగరాజు, ఎడ్ల క్రాంతి తదితరులు ఉన్నారు.

‘ఉపాధి’కి కోత విధించడం సరికాదు



కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

ములుగు రూరల్(గోవిందరావుపేట): కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో ఉపాధిహామీ పనులకు నిధుల కోత విధించడం సరికాదని సీపీఎం మండల కార్యదర్శి తీగల ఆదిరెడ్డి అన్నారు. ఈ మేరకు మంగళవారం గోవిందరావుపేట మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ఉపాధిహామీ పనుల్లో 25శాతం నిధులను తగ్గించారని దీంతో పాటు ఎరువులు, ఆహార సబ్సిడీలను ఎత్తివేయడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. నిత్యావరస ధరలను తగ్గించి పేదలపై ప్రభుత్వాలు భారం పడకుండా చూడాలని అన్నారు. పొదిళ్ల చిట్టిబాబు, నాగరాజు, శ్రీను, సీతారామరాజు, రమేశ్, మురళి, రాజేష్, మల్లారెడ్డి, కొండయ్య, కవిత, రామస్వామి పాల్గొన్నారు.

అసాంఘిక శక్తులకు ఆశ్రయం ఇవ్వొద్దు



గొత్తికోయలతో మాట్లాడుతున్న సీఐ శంకర్

ఎస్‌ఎస్‌తాడ్వాయి: అసాంఘిక శక్తులకు ఆశ్రయం ఇవ్వొద్దని పస్రా సీఐ శంకర్ గొత్తికోయులకు సూచించారు. మంగళవారం మండలంలోని కొడిశాల గొత్తికోయగూడెంలో కమ్యూనిటీ కాంట్రాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. గూడెంలోని ఇంటింటిని సోదాలు చేశారు. కొత్త వ్యక్తులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. గూడెంలోకి అనుమానిత వ్యక్తులు వస్తే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. మవోయిస్టులకు సహకరిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. గూడెంలో ఎమైనా సమస్యలు ఉన్నా సమరస్యంగా పరిష్కరించుకోవాలని చెప్పారు. పోలీసు తరుపున సహయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వెంకటేశ్వరరావు, సీవిల్, సీఆర్పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

నిందితుడిని కఠినంగా శిక్షించాలి



ఏటూరునాగారం: మాట్లాడుతున్న రఘు

వెంకటాపూరం(ఎం): వరంగల్ వైద్య విద్యార్థిని ప్రీతి మృతికి కారణమైన నిందితుడిని కఠినంగా శిక్షించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మిల్కూరి ఐలయ్య, జంగిలి రవిలు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో మంగళవారం వారు విలేకరులతో మాట్లాడారు. ప్రీతిది ముమ్మాటికి హత్యేనని, ఫిర్యాదు చేయగానే ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్లే ఈ దారుణం జరిగిందన్నారు. రాష్ట్రంలో మద్యం, డ్రగ్స్ విచ్చలవిడి వినియోగంతో మహిళలు, బాలికలపై దాడులు, హత్యలు జరుగుతున్నాయని ఆరోపించారు. ప్రభుత్వం స్పందించి ప్రీతి కుటుంబానికి అన్ని విధాలుగా న్యాయం చేయాలని అన్నారు.

ఏటూరునాగారం: ర్యాగింగ్ భూతానికి బలి అయిన డాక్టర్ ప్రీతినాయక్, బీటెక్ విద్యార్థిని రక్షిత మృతికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు చిటమట రఘు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన పార్టీ నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మెడికో విద్యార్థిని మృత్యువుతో పోరాడి ఆసువులుబాసిందన్నారు. ప్రభుత్వంగా ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం బాధాకరం అన్నారు. అలాగే రక్షిత కూడా ఆత్మహత్య చేసుకోవడం బాధాకరం అన్నారు. మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య, రియాజ్, సులేమాన్, శ్రీనివాస్, రవి, లక్ష్మయ్య, హారిష్, అర్జున్ పాల్గొన్నారు.

‘భయంతోనే ఎన్నికలు నిర్వహించడం లేదు’

భూపాలపల్లి రూరల్: ఓటమి భయంతోనే సీఎం కేసీఆర్ సింగరేణిలో గుర్తింపు సంఘంఎ న్నికలు నిర్వహించడం లేదని ఐఎన్‌టీయూసీ జనరల్ సెక్రెటరీ జనక్ ప్రసాద్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కాకతీయ గెస్ట్ హౌజ్‌లో ఐఎన్‌టీయూసీ భూపాలపల్లి బ్రాంచీ ఉపాధ్యక్షుడు జోగ బుచ్చయ్య అధ్యక్షతన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జనక్‌ప్రసాద్ హాజరై మాట్లాడారు. రానున్న రోజుల్లో సింగరేణిలో జరగనున్న గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఐఎన్‌టీయూసీ, అన్ని ప్రాంతాల్లో విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఇటీవల నిర్వహించన ఐఎన్‌టీయూసీ ప్లినరీ సమావేశాల్లో ఎన్‌టీయూసీ జాతీయ జనరల్ సెక్రెటరీగా తిరిగి ఎన్నుకోబడిన జనక్‌ప్రసాద్‌ను కార్మిక సంఘం నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ కేంద్ర కమిటీ ఉపాధ్యక్షుడు రాజేందర్, బ్రాంచ్ నాయకులు రాములు, శంకర్, కృష్ణ, భాస్కర్, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.